
'కొన్ని రూల్స్ అమలుజరపక పోతేనే ప్రజలకి మరింత మేలు జరుగుతుంది'



# అద్దానికి అటూ-ఇటూ..



క్లాసుకి వెళ్తున్న చక్రపాణి మాస్టారిని హెడ్మాస్టారు పిలిచి- "ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం దరఖాస్తులు కోరుతూ డి.ఇ.ఓ. నుండి కాగితం వచ్చింది. మీరు అప్లయ్ చెయ్యండి. నేను రికమెండ్ చేస్తాను. డి.ఇ.ఓ. గారితో కూడా చెబుతాను" అన్నారు.

చక్రపాణి మాస్టారు చిన్నగా నవ్వేసి క్లాసుకి వెళ్ళిపోయారు. ఆ తర్వాత ఒకటి రెండు సార్లు హెడ్మాస్టారు ఆ విషయం జ్ఞాపకం చేసినా ఆయన దరఖాస్తు పెట్టనే లేదు.

జీతాన్ని అణా పైసల్లో లెక్క పెట్టి-రూపాయికి పావలా పనిచేస్తే చాలు అన్నట్లు కొందరు ప్రవర్తిస్తారు. పూర్తి జీతం తీసుకుంటూ పూర్తిగా పని ఎగగొట్టి తిరుగుతారు మరికొందరు.

జీవితం వెళ్ళమార్చడానికి జీతం అవసరమే అయినా, అదే జీవిత పరమార్థంగా భావించక- "శ్రమయే దైవం! శ్రమయే అర్చన! శ్రమయే ఆరోగ్యం" అని నమ్మి పాటుపడే అరుదైన తరగతికి చెందిన చక్రపాణి మాస్టార్ని ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రభుత్వం యింకా గుర్తించకపోయినా, గ్రామ ప్రజలు ఎప్పుడో గుర్తించారు.

ఆయనంటే ఎనలేని గౌరవం వాళ్ళకి. ఆయన మాటలో ఏ మంత్రం వుందోగాని అల్లరి పిల్లలు ఆయన ఎదుట బొమ్మలే. ఆయనలో ఏ ఆకర్షణ వుందోగాని రౌడీలు కూడా కొమ్ములు దించి ఆయన క్లాసులో కూలబడిపోతారు.

మంచితనం, గొప్పదనం అనేవి స్వయం ప్రకాశాలు. ఆ వెలుగుని ఎదుటివారు గుర్తించాలి, గౌరవించాలి. అలాకాక "నేను గొప్పవాణ్ణి! అందరూ నన్ను గౌరవించడహో!" అని మెడకి బోర్డు కట్టుకుని తిరిగితే-అందరూ నవ్వుతారు. గేలి చేస్తారు.

"నాకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు యిప్పించవలసింది" అని దరఖాస్తు పెట్టుకోవడం-మెడలో బోర్డు పెట్టుకుని తిరగడం లాంటిదే-అని చక్రపాణి మాస్టారి అభిప్రాయం.

అందువలన ఆయన దరఖాస్తు పెట్టుకోనే లేదు.

** ** **

విద్యాసాగర్ పేరు ఆ స్కూలు హాజరు పట్టీలో వుంది కనుక, ఆయనొక ఉపాధ్యాయుడు అనుకోవాలి. మిగిలిన రోజుల్లో స్కూలుకు వచ్చినా, మానినా జీతాల రోజున మాత్రం తప్పక వచ్చి జీతం తీసుకుంటాడు కనుక, ఆయనొక జీతగాడు. చిన్నా, పెద్దా రాజకీయ నాయకులందరితోనూ భుజం కలిపి తిరుగుతాడు కనుక, ఆయనొక సంఘ సేవకుడు. అధికారుల యిళ్ళ చుట్టూ తిరిగి వాళ్ళ పనులు స్వయంగా చేసి పెడతాడు కనుక, ఆయనొక ప్రజా సేవకుడు.

ఆయన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం దరఖాస్తు పెట్టాడు. అధికారులు, నాయకులు ఏక కంఠంతో "ఔను ఔను" అన్నారు. అంతే! ఏనాడూ క్లాసుకి వెళ్ళి పాఠం చెప్పని విద్యాసాగర్‌కి అవార్డు ప్రకటించింది ప్రభుత్వం.

** ** **

డి.ఇ.ఓ. వరండాలో బెంచీ మీద కూర్చుని నిరీక్షిస్తున్నారు చక్రపాణి మాస్టారు. ఆయన ముఖం నిండా దిగులు. కళ్ళలో నైరాశ్యం...ఆ క్షణంలో డెబ్బై ఏళ్ళ ముది వగ్గులాగా ఒంగిపోయారాయన. లోపల నుండి ప్యూన్ బయటకు వచ్చినప్పుడల్లా ఉలిక్కిపడి లేచి నిల్చుంటున్నారాయన.




"అయ్యగారు లేచారు...బ్రెటిన్ కెళ్ళారు... స్నానం చేశారు. టిఫిన్ తింటున్నారు" అని ఎప్పటికప్పుడు తాజా సమాచారం అందించిన ప్యూన్ చివరకు ఆయన్ని లోనికి ఒదిలాడు.

వేటకని గుహలో నుండి బయటకు వచ్చి ఎటు వెళ్దామా అని ఆలోచిస్తున్న పులిలాగా ఠీవిగా, దర్పంగా కూర్చుని వున్నాడు డి.ఇ.ఓ. వివేక్. పులి బోరిన వడ్డ వృద్ధ గోవులాగా బెరుకుగా ఒక క్షణం కూర్చుని, నెమ్మదిగా తనని పరిచయం చేసుకున్నారు చక్రపాణి మాస్టారు.

వివేక్ ముఖం మరింత గంభీరంగా మారింది. టేబుల్ మీద పెన్‌తో టకటక లాడిస్తూ "మీరు యింటి వద్ద ప్రయివేట్లు చెబుతున్నారని రిపోర్ట్‌లు వచ్చాయి" కర్కశంగా అన్నాడు.

నెమ్మదిగా తల ఊపారు మాస్టారు.

"అది నేరమని తెలియదా? తెలిసి తెలిసి నేరాలు చేయడం! ఆపై అధికారుల కాళ్ళా వేళ్ళా పడడం!" వెటకారంగా అన్నాడు వివేక్.

అప్పటికి పూర్తిగా బెరుకుదనం పోయింది మాస్టారికి.

"బాబూ! నాది తప్పే! శిక్షించే అధికారం మీకుంది. శిక్షించవద్దని కాళ్ళా వేళ్ళా పడడానికి రాలేదు బాబూ! సాటి మానవుడికి నా కష్టాలు చెప్పుకుందామని వచ్చాను. అందుకే 'సార్' అనడం లేదు. 'బాబూ' అని పిలుస్తున్నందుకు మన్నించు నాయనా!


బహు కుటుంబీకుణ్ణి. సైన్సు గాలి వీస్తున్నా, నరాల్లో పట్టిన పాత వాసనలు పోలేదు. తల కొరివి పెట్టే కొడుకు కావాలనుకున్నాను. వరుసగా ఐదుగురు ఆడ


కళాత్మకమైన ఫర్నిచర్‌లో అపూర్వ షోరూం Amulya

విజయవాడలో అతిపెద్ద నూతన ఫర్నిచర్ షోరూమ్!









QUALITY, ECONOMY, DURABILITY

Amulya STEELWOOD FURNITURES

Ph: 74810
62936

ALI BEIG St., OPP: ANNAPURNA THEATRE, VIJAYAWADA-2

పిల్లలు పుట్టాక బుద్ధి వచ్చి ఆపరేషన్ చేయించుకున్నాను. పిల్లల పెళ్ళిళ్ళు కోసం చేసిన అప్పులు కొంతలో కొంత తీర్చడానికీ, నిలదొక్కుకుని ఊపిరి పీల్చుకోడానికీ ప్రయివేట్లు చెప్పుకోక తప్పలేదు నాయనా!''

విసుగ్గా ముఖం పెట్టాడు వివేక్.

''మరో రెండు నెల్లల్లో మా ఆఖరి అమ్మాయి వివాహం బాబూ! ఈ లోగా మీరు చర్య తీసుకుంటే నా ఉద్యోగం ఊడుతుంది. అప్పుపుట్టదు. అమ్మాయి పెళ్ళి ఆగిపోతుంది. దాని బ్రతుకు అంధకారం అయిపోతుంది నాయనా! పెళ్ళి అయే వరకూ నా మీద చర్య తీసుకోకు బాబూ! ఆ తర్వాత నేను, నా భార్య ఏమయిపోయినా ఫర్వాలేదు.''

మాటలు కావవి! గుండెలోతుల్లోంచి పెల్లుబికిన వ్యధ.

కర్టెన్ చాటు నుండి వింటున్న మాధవి కళ్ళు చెమ్మగిల్లాయి. తన పెళ్ళి కోసం తండ్రి పడిన బాధ అంతా ఆమెకు మాస్టారి స్వరంలో ప్రతిధ్వనించింది. బిడ్డలకు పాలిచ్చి, తిరిగి వస్తానని పులి రాజుతో మొర పెట్టుకున్న గోమాత కథ జ్ఞాపకం వచ్చిందామెకు. చటుక్కున 'కిచెన్'లోకి వెళ్ళి ఫ్లాస్క్‌లోని హార్లిక్స్ రెండు కప్పుల్లో తెచ్చి భర్తకు, మాస్టారికీ యిచ్చింది.

''బాబాయిగారూ! బెంగపడకండి! ఆయన నేత నైన సాయం చేస్తారు లెండి'' అనేసింది భర్త తరపున హామీ ఇస్తూ.

ఆనందమో, కృతజ్ఞతో- మేస్టారి కళ్ళు మెరిశాయి.

ఆఫీసు విషయాల్లో కలగజేసుకోవద్దని భార్యని నెమ్మదిగా మందలించి లోనికి పంపివేశాడు వివేక్.

మాస్టారు అలా వెళ్ళిపోగానే-

ఒక కుర్రవాడు హడావుడిగా లోనికి వచ్చాడు. నీటుగా, ఆరోగ్యంగా మిసమిసలాడుతూ వున్నాడు. తెలివైన ముఖం, చురుకైన కళ్ళు, నీలం రంగు నిక్కరులో వైట్ షర్ట్ టక్ చేశాడు. మేజోళ్ళు... బూట్స్...వయస్సు పదిహేను వుండొచ్చు.

భర్త వద్దకు మళ్ళీ వచ్చిన మాధవి ఆ కుర్రాడిని చూసి ముచ్చటపడి ''ఏం బాబూ, యిలా వచ్చావేం?'' అని అడిగింది ఆప్యాయంగా.

చెప్పాడు-తను వ్రకపాణి మాస్టారు పనిచేసే స్కూలు విద్యార్థి నాయకుడట. పేరు రమేష్.

మాస్టారు ఎంత మంచివారో, ఎంత చక్కగా పాఠాలు చెబుతారో, ఆయనంటే అందరికీ ఎంత గౌరవమో వివరించి- ''అలాంటి ఆయన్ని శిక్షించడం తగదు'' అన్నాడు ఆవేశంగా.

రికమెండేషన్ చెయ్యడానికి కుర్రాళ్ళూ తయారే!

''తప్పు చేసిన వాళ్ళని శిక్షించవద్దా మరి'' నవ్వుతూ అడిగాడు వివేక్.

రమేష్ ముఖం జేవురించింది. ఆవేశంతో ఒణికిపోతూ-

''మీరూ, మీ కింది అధికారులూ స్కూళ్ళ యిన్‌స్పెక్షన్‌కి వెళ్తూ వుంటారు. హెడ్మాస్టర్లు వందలు పోగుచేసి, మీకు ఘనంగా డిన్నర్లు, కొత్త సబ్బులు, తువ్వాళ్ళు, దుప్పట్లు, చివరకు టూత్ పేస్ట్‌లు కూడా సమకూర్చుతారు. ప్రభుత్వం మీకు టి.ఎ., డి.ఎ. లిస్తున్నప్పుడో...''

రమేష్ భుజం తట్టి అతని వెనక నిల్చుని-ముడుచుకుపోయిన భర్త ముఖం చూసి కొంటెగా నవ్వింది మాధవి.

వివేక్ ఆ జిల్లాకు కొత్తగా వచ్చాడు. స్కూళ్ళ మీద పడి మేసే రకం కాదాయన. కాని విద్యా శాఖలో చాలా మంది కక్కుర్తి రాయుళ్ళే! ఆ సంగతి ఆయనకూ తెలుసు!

''నా వేలు అంత లేవు, పెద్ద మాటలు మాట్లాడుతున్నావ్! మీ మాస్టారు చెప్పిన డైలాగులు కాబోలు!'' అన్నాడు గంభీరంగా.

''అందర్నీ మీ వేలుతో కొలవాలనుకోవడం మీ దోషం. మీ వేలి దోషం!'' ఠక్కున చెప్పాడు కుర్రాడు.

మాధవి ఫక్కున నవ్వేసింది. అతి కష్టంగా ముఖంలోని గాంభీర్యాన్ని కాపాడుకున్నాడు వివేక్.

హంతకుడికి పరమ వీరచక్ర అవార్డ్ యిచ్చి, రాంగ్ సైడ్‌లో సైకిల్ తొక్కుతున్న వాడ్ని లాకప్‌లో పడేసినట్టుంది సార్ మీ పద్ధతి. క్లాసులో పాఠం చెప్పనివాడు దేశ భవిష్యత్తుని నాశనం చేసే హంతకుడితో సమానం. అలాంటి విద్యాసాగర్ గారికి అవార్డు యివ్వమని సిఫారసు చేసిన మీరు - స్కూలులో తన బాధ్యతల్ని నూటికి నూరుపాళ్ళు క్రమంగా నెరవేర్చుతూ-ఖాళీ సమయంలో ప్రయివేట్లు చెప్పుకునే పరమ సౌజన్యమూర్తి మీద అస్త్రం ప్రయోగిస్తున్నారు. హత్య చేయడం నేరమే. రాంగ్ సైడ్

## మీ సేవ కోసం!

విదేశాలలోని వార్తాపత్రికలలో 'పెర్సనల్ కాలమ్స్' అని ప్రచురిస్తారు. కేన్సర్, హృద్రోగం వంటి తీవ్ర వ్యాధులతో బాధపడేవాళ్ళు తమ ఆపరేషన్లకు, చికిత్సలకు అవసరమయిన డబ్బు కోసం ఇతరుల్ని అర్థించే విన్నపాలను, వివిధ రూపాల్లో ఇతరుల సలహా సహకారాలను అర్థించే వాళ్ళ విజ్ఞప్తులను ఈ 'కాలమ్స్'లో ప్రచురిస్తారు.

ఒకసారి ఒక లండన్ వార్తాపత్రికలో పెర్సనల్ కాలమ్స్‌లో ఈ విధంగా ఒక విజ్ఞప్తి ప్రచురితమయింది:

మాకు (నాకు, నా భర్తకు) నలుగురు ఆడపిల్లలు. నాలుగుసార్లూ మేము మగపిల్లవాడు కలగాలనే కోరుకున్నాం. కాని ఫలించలేదు. మాకు మగపిల్లవాడు పుట్టాలంటే ఏమి చేయాలో సలహాలను కోరుతున్నాను''

ఈ విజ్ఞప్తిని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా ఆమెకు వందలాది సలహాలు అందాయి. అందులో కొన్ని ముఖ్యమైనవి.


''మీకు మొదటిసారి విజయం కలగకపోతే మరోసారి ప్రయత్నించండి. నిరుత్సాహపడకండి. మీకు ఎప్పటికో అప్పటికి విజయం సిద్ధిస్తుంది'' ఒక అమెరికన్ మహిళ వ్రాసిన సూచన యిది.

దక్షిణాఫ్రికాకు చెందిన ఒక డాక్టరు ప్రత్యేక ఆహార నియమాలను సూచించాడు.

''ఒక భారతీయుడు యోగాభ్యాసం చేయమని ఆమెకు సలహా ఇచ్చాడు.

ఒక ఫ్రెంచి దేశస్థుడు మాత్రం ఇలా వ్రాశాడు. ''నా సేవ ఏ రూపంలోనయినా మీకు అవసరమయితే వెంటనే వ్రాయండి''

-శ్రీనాథుల శ్రీరామచంద్రుడు, విజయవాడ.



కసి

హత్య చేసినందుకు హంతకుడికి ఉరి శిక్ష విధించారు. శిక్ష అమలు చెయ్యడానికి తీసుకెళ్ళారు.

లాయర్: నీ చివరి కోర్కె ఏమిటి?

హంతకుడు: తప్పక తీరుస్తారా?

లాయర్: తప్పక ప్రయత్నిస్తాం.

హంతకుడు: అయితే నాకు వ్యతిరేకంగా వాదించి నాకు శిక్ష పడడానికి కారకుడైన ఆ లాయర్‌ను కూడా నాతో స్వర్గానికి పంపండి.

—జి. శ్రీనివాస్‌కుమార్, విజయనగరం

సైకిల్ తొక్కడమూ నేరమే. హత్య కంటే రాంగ్ సైడ్‌లో సైకిల్ తొక్కడమే మహానేరంగా మీకు కనిపిస్తోందంటే మీ విజ్ఞానానికి జోహార్లు. మీ న్యాయ దక్షతకు నమో వాకాలు'' అని విసురుగా, వెటకారంగా చేతులు జోడించి ఒక దండం పెట్టి సుడిగాలిలాగా బయటకు దూసుకు పోయాడు రమేష్.

దిగ్భ్రాంతిగా వుండిపోయాడు వివేక్.

అవి బట్టీ పట్టిన డైలాగులు కావు. ఎవరో నూరిపోస్తే రిహార్సల్ వేసుకుని అప్పజెప్పిన మాటలు కావవి.

గురువుగారి పిలకకు తాటాకులు కట్టే కోతి మూక విద్యార్థులున్న ఈ రోజుల్లో ఒక గురువు కోసం అంతగా అనుభూతి చెంది, స్పందించి-ఒక ఉన్నతాధికారిని ఒక పసివాడు నిర్భయంగా అలా దులిపి పారేశాడంటే-

ఆ గురు శిష్య అనుబంధం-అపూర్వం. అపురూపమైన అలాంటి గురువులకే అరుదైన యిలాంటి శిష్యులు దొరుకుతారు.

వివేక్ ఆలోచనలో పడ్డాడు.

తను ఆ జిల్లాకు కొత్త. అందుకే కింది అధికారుల సంతకాలు చూసి ఒక అనర్హుడికి అవార్డు యిప్పించాడు. సవరించలేని పొరపాటు చేశాడు. ఇప్పుడీ మాస్టారి విషయం ఏం చేయాలి?

పై అధికారుల కంటే, వాళ్ళ కింద పనిచేసే నౌకర్లకే వాస్తవాలు బాగా తెలుస్తాయి. డ్రైవర్‌ని పిలిచి అడిగాడు వివేక్.

డ్రైవర్ మొదట సంశయించాడుగాని, అయ్యగారు చెప్పమని ప్రోత్సహిస్తోంటే చెప్పక తప్పలేదు.

"చక్రపాణి మాస్టారు దేవుడి లాంటి మనిషి సార్! గత పాతికేళ్ళుగా ఆయన ప్రయివేటు ఫీజు పది రూపాయిలే. అదయినా, యిచ్చే వాళ్ళిస్తారు. లేని వాళ్ళు లేదు. ఆయన డబ్బు మనిషి కాదు సార్! కొందరు మాస్టార్లు ప్రయివేట్లు చెబుతారు గాని, క్లాసులో పాఠం చెప్పరు.

మరి కొందరు ప్రయివేట్లూ చెప్పరు, క్లాసులూ చెప్పరు. కాని చెబుతున్నట్లు టీచింగ్ నోట్సులు రాసి ఇన్‌స్పెక్షన్‌లో చూపిస్తారు. అవి టీచింగ్ నోట్సు కావు, చీటింగ్ నోట్సు. కాని చక్రపాణి మాస్టారి లాగా యింటి వద్దనైనా, క్లాసులోనైనా ఒకే నిజాయితీతో పాఠం చెప్పే మాస్టార్లు ఈ జిల్లాలోనే లేరు సార్!

అనర్హులకు అవార్డు లిచ్చినా ఫర్వాలేదుగాని, సిన్సియర్‌గా పనిచేసేవాడిని పనిష్ చేస్తే మాత్రం విద్యా వ్యవస్థ ఒక్క పాదంతో కూడా నడవదు సార్!'' ఆవేశం హద్దు దాటుతున్నట్టు గ్రహించి, చటుక్కున నోరు మూసుకుని బటకు వెళ్ళి పోయాడు చదువుకున్న డ్రైవర్!

దీర్ఘంగా నిట్టూర్చి డ్రైవర్ వెళ్ళిన వైపే చూస్తూ వుండిపోయిన వివేక్‌కి ఎదురుగా కూర్చుని ప్రశ్నిస్తున్నట్లు చూసింది మాధవి.

"రూల్స్ అనేవి ప్రజలకు మేలు చేయడానికే. కాని, కొన్ని రూల్స్ అమలుజరపకపోతేనే ప్రజలకు మరింత మేలు జరుగుతుంది. కనీసం ఈ సందర్భంలో!'' అని భార్య వైపు చూసి నవ్వేశాడు వివేక్.

**అంకితం: శ్రీ చక్రపాణి మాస్టారికే!**

**— రచయిత్రి**


# Surya
## MIXER/GRINDER

- ✱ 2 సం॥లు గ్యారంటీ
- ✱ 3 స్టెయిన్‌లెస్ స్టీల్ జార్స్
- ✱ 500 watt మోటారు
- ✱ లైఫ్‌లాంగ్ ఫ్రీ సర్వీస్
- ✱ నమ్మకమైనది. నాణ్యతగలది.

సూర్య మిక్సర్/గ్రైండర్




SIVAJI ADS

డిస్ట్రిబ్యూటర్స్:
## వర్ధమాన్ ఎంటర్‌ప్రైజెస్
ప్రకాశం రోడ్, విజయవాడ-2 Ph: 62691



# పెండ్లికి ముందు, పెండ్లి తరువాత



అన్నిరకములైన వ్యాధులను ఇంకా నపుంసకత్వాన్ని, హస్త ప్రయోగమువలన నరాల బలహీనతకు, స్వప్న మందు వీర్యస్కలనము వలన బలహీనతకు (V D) గనేరియా, సిఫిలిస్, ఇంకా సంతానములేనివారు సంతానమును కలిగించుకొండి. ఈ వ్యాధులకు సుమారు ఎన్నో సంవత్సరములు అనుభవముగల డాక్టరు ఎం.హెచ్.మల్లిక్ (Govt. Regd) గారితో చికిత్స పొందవలెను. వీరి చికిత్స మంచి వేలాది ప్రజలు రోగముల మంచి సుఖపడినారు.

సూచనము: మీరు ఏ రోగము వున్నా పర స్థలమునుంచైనా పోస్టుద్వారా పత్రము వ్యవహరించుకొని మందులు పోస్టు పార్సిల్ ద్వారా తెప్పించుకొని ఉపయోగించుకొనవచ్చును. మీరు మీ దాంపత్య సుఖమును పొందండి.

సంప్రతించు వేళలు: ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 8 గం. వరకు
ఆదివారం కూడా పనిచేయును.

## మల్లిక్ డిస్పెన్సరి
34/2, శ్రీ హరిరాం కాంప్లెక్స్, సాగర థియేటర్ ప్రక్కన
కెంపేగౌడ రోడ్డు బెంగుళూరు- 560 009